# రోడ్డు నిబంధనలపై చైతన్యం అవసరం

## - మానవ తప్పిదంతోనే రోడ్డు ప్రమాదాలు- రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి



రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

గజ్వేల్ :17 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

రోడ్డు భద్రత,నియమాలు,ప్రమాదాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు చైతన్యం కలిగి ఉండాలని రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి స్పష్టం చేశారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.రోడ్డు ప్రమాదాలు నివారించి ప్రమాదాలు అరికట్టేందుకు అరైవ్ అలైవ్ ప్రతిష్టాత్మకంగా చేపడుతుండగా,ఈ కార్యక్రమ లక్ష్యాలు ప్రతి ఒక్కరికి చేరాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా,రోడ్డు భద్రత కమిటీలతో క్షతగాత్రులకు త్వరితగతిన వైద్య సహాయం అందించే వారికి ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం,రోడ్డు నిబంధనలు ఉల్లంగించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం తదితర అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాలు తగ్గించడం కార్యక్రమ లక్ష్యమని తెలిపారు.మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని,అయితే రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబం కోలుకోదని అన్నారు. మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా,రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే చక్కటి ఫలితాలు వస్తాయని చెప్పారు.ముఖ్యంగా ఓవర్టేక్ చేసే సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఎదుటివారు తప్పు చేసినా ఫలితం అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు.వారం రోజుల పాటు ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి,జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్,ట్రైనీ ఐపీఎస్ అయేషా ఫాతిమా,ఏసిపి నర్సింలు, డీఎంహెచ్వో ధనరాజ్, డిసిహెచ్ డాక్టర్ అన్నపూర్ణ, ఆర్డీవో చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట జిల్లా సిపి రష్మీ పెరుమాళ్



## సిపిఆర్ తో ఓ నిండు ప్రాణాన్ని కాపాడవచ్చు -డాక్టర్ మహిపాల్

గజ్వేల్:17 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

సిపిఆర్ తో ఓ నిండు ప్రాణాన్ని కాపాడవచ్చని డాక్టర్ మహిపాల్,సాయి కృష్ణ,సమీక్ష,మాధవి,రచన అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ కేంద్రంలోని మహతి ఆడిటోరియంలో శుక్రవారం పోలీస్




కమిషనర్ రేట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మానవ తప్పిదాలతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువవుతున్నాయన్నారు. పల్లె ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలు నివారించి ప్రమాదాలు అరికట్టేందుకు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రయాణికులు అతివేగంగా నడపడం,ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం,హెల్మెట్ ధరించకపోవడం వల్ల నిండు ప్రాణాలు రెప్పపాటులో ప్రాణాలు కోల్పోతున్నారని వైద్యులు ఆవేదనను వ్యక్తం చేశారు.ఇలాంటి సమయంలో సంఘటన స్థలం వద్ద ఉన్న ప్రయాణికులు, ప్రమాదానికి గురైన వారికి పరిస్థితుల బట్టి వారికి సిపిఆర్ కార్డియో పల్మనరీ బ్రీతింగ్ అండ్ హార్ట్ బీట్ ఏ విధంగా గుండె విధంగా పనిచేస్తుందో అబ్జర్వేషన్ చేసి కృత్రిమ శ్వాస ఈ విధంగా అందించాలో డెమో ద్వారా కండ్లకు కట్టినట్టు సిపిఆర్ చేసి చూపించారు.ఈ విధంగా చేస్తే ఓ నిండు ప్రాణాన్ని బ్రతికించే వారమవుతామన్నారు.

## గజ్వేల్ నూతన ఎమ్మార్వో ను కలిసిన రేషన్ డీలర్స్

గజ్వేల్:17 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మార్వో గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో స్వామిని శుక్రవారం గజ్వేల్ రేషన్ డీలర్స్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు



తెలిపారు,.అనంతరం వారు మాట్లాడుతూ రేషన్ డీలర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజీజ్,గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి సి హెచ్ రాజు,ఉపాధ్యక్షులు వజీర్ ఖాన్,గుజ్జ వెంకటేశం,లక్ష్మీ నరసయ్య,లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,మనోజ్,శంకరయ్య,వీరేశం,మురళి తదితరులు పాల్గొన్నారు

## పెద్ద ఎత్తున అక్రమంగా నిర్వహించిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న కాంగ్రెస్ నేతలు

ఎల్బీ నగర్ : ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ కర్మాంగట్లో అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు పట్టుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించి రేషన్ బియ్యం ఉన్న గోదాన్ని సీజ్ చేయించారు .టీపీసీసీ అధికార ప్రతినిధి స్థానిక కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి సూచన మేరకు శ్రీనివాస కాలనీ నందు అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలం తనిఖీలు చేసి పట్టుకోవడం జరిగిందని ఆ పార్టీ నేత ప్రవీణ్ తెలియజేశారు. అనంతరం సంబంధిత సివిల్ సప్లై శాఖ అధికారులకు,పోలీస్ అధికారులకు తెలియజేసారు. సంఘటనా స్థలానికి అధికారులు చేరుకొని సీజ్ చేయడం జరిగింది. ప్రజా ప్రభుత్వం అయిన రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరూ సన్నబియ్యం పొందాలనే లక్ష్యంతో వేలాది కొత్త రేషన్ కార్డులు జారీ చేసి సరఫరా జరుగుతున్న సమయంలో, కొంతమంది రేషన్ డీలర్లు డబ్బు కోసం ఆశపడి ఈ విధంగా అక్రమంగా బియ్యం అమ్మడం చాలా బాధాకరం అని ఆయన తెలిపారు. పేద ప్రజల హక్కులను దోచుకుంటున్న ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, మళ్లీ ఈ విధమైన ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

## నాగాయలంక లో రోడ్డు ప్రమాదం

అవనిగడ్డ : నాగాయలంక సాయిబాబా గుడి వద్ద కూలీల ట్రాక్టర్ బోల్తాపడి పదిమందికి గాయాలు అయ్యాయి. ప్రమాద బాధితులను స్థానికులు అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ముగ్గురు పరిస్థితి విషమం గా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నం రిఫర్ చేసారు. ప్రమాద బాధితులందరూ నాగాయలంక మండలం గణపేశ్వరం గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను తిరిగి ప్రారంభించాలి

కర్నూలు/తుగ్గలి: రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభించాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగ్రాటి శ్రీదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కర్నూలులోని బిర్లా గేటు సమీపంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో రాయలసీమ నీటి ప్రాజెక్టులు – సమాలోచన సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి,కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కరువు సీమకు నిజమైన వరమని పేర్కొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వెంటనే పరిష్కరించాలి

### గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు: డి.శ్రీనివాసచారి

గజ్వేల్ :17 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ నందు తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 1725(ఐ.ఎన్.టి.సి. అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేంద్ర కమిటీ పిలుపు మేరకు దశల వారి ఆందోళనలో భాగంగా శుక్రవారం గజ్వేల్ జిల్లా కేంద్ర ఆసుపత్రి యందు ఒక్కరోజు ధర్న నిర్వహించడం జరిగింది.తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస చారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండవ వేతన సవరణ సంఘం నివేదిక ప్రవేశపెట్టి తొందరగా అమలు చేయుట, ఐదు విడుదల కరువు బత్యం మంజూరు చేయుట,పాత పెన్షన్ ఓ.పి.ఎస్ విధానముఅమలు చేయుట, ఉద్యోగులకు రావలసిన బకాయిలు తక్షణమే చెల్లించుట,అక్రమ బదిలీలను రద్దు చేయుట,టైం స్కేల్ ఉద్యోగుల సర్వీసులను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న వారిని వెంటనే రెగ్యులర్ చేయుట.ఉద్యోగులందరికీ ఈ.ఎస్ ఐ వర్తించుటకు ఉద్యోగులకు 126 జీవో సవరించి అమలు చేయుట, దీర్ఘ కాలముగా పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ప్రమోషన్ కల్పించడం,జీవో 317 బాధితులకు ఉపశమనం కలిగించుటకు కొత్త జీవో ను అమలు చేయుట,న్యూ రిక్రూట్మెంట్ ద్వారా సిబ్బంది యొక్క పని భారాన్ని తగ్గించుట. గతంలో ఎన్నో పర్యాయాలు తమరి దృష్టికి సమస్యల పరిష్కారం కోసం నివేదించినప్పటికీ అమలు గాని పరిస్థితిలో మా యూనియన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఒకరోజు ధర్నా నిర్ణయించడం జరిగింది. దశలవాదిగా చేపట్టే ఆందోళనలో భాగంగా తొలి దశలో ఆందోళనగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ మరియు వైద్య విధాన పరిషత్




సమస్యలలో శుక్రవారం ధర్నాను విజయవంతం చేసినాము ఉదయం హాజరు సమయంలో రోగులకు అసౌకర్యం కలిగించకుండా నిరసన ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. తమరి దయతో ఈ విషయాన్ని పరిశీలించి తగువిధంగా నిర్ణయం తీసుకొని ఉద్యోగులకు మేలు జరుగుతుందని ఆశిస్తున్నామని గజ్వేల్ డివిజన్ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస చారి తెలిపినారు.ఈ కార్యక్రమంలో డి. శ్రీనివాసచారి. చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ విమల,ఎఫ్సిబా నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ జగదాంబ, వకులాదేవి, నిర్మల, ఉమామహేశ్వరి,ఫార్మసీ ఆఫీసర్స్ మోహన్ బండారి స్వర్ణలత,శిరీష, రమాదేవి,నర్సింగ్ ఆఫీసర్స్ షాహిని ,రశ్మి ,శోభ,రాజు,గౌతమి, హెడ్ నర్సెస్ విమల దేవి,నిర్మల సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి,నర్సింగ్ ఆఫీసర్స్ పుష్ప, ఉమా, రోజులిన్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ ఈ.సీ.జీ. టెక్నీషియన్ రాజు ఆరోగ్యశ్రీ ఇన్చార్జి సురేందర్, సంతోష్ కనకయ్య, హాస్పిటల్ పారామెడికల్ సిబ్బంది మరియు సానిటరీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు.

## వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

### ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం - టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి

గజ్వేల్ :17 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద అమావాస్య అన్నప్రసాద వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో కీర్తిశేషులు గౌరిశెట్టి మల్లయ్య విజయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం,గౌరిశెట్టి మంజూష శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి,కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని అమావాస్య రోజున అన్నదానం చేస్తే పితృ దేవతలకు మోక్షం కలుగుతుందని అన్నారు.అలాగే ప్రతి నిత్యం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా ఆర్యవైశ్యులు నిలుస్తున్నారని అన్నారు. అనంతరం కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,సీనియర్ నాయకులు మెట్ రాములు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి అమావాస్య రోజున దాతల సహకారంతో అమావాస్య అన్నదానం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న



ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్ది బిక్షపతి,కైలాస ప్రభాకర్,తోట బిక్షపతి, గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్, సిద్ది రామచంద్రం,కైలాస ప్రశాంత్, రుక్మయ్య,శ్రీహరి, అమర్నాథ్, దుబకుంట లక్ష్మణ్, బుద్ద శంకరయ్య,గౌరిశెట్టి శ్రీనివాస్ మంజూష దంపతులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కురుమల జనాభా తక్కువగా చూపిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం

### బింగి స్వామి కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు

గజ్వేల్:17ఏప్రిల్ ( ప్రజా కలం ప్రతినిధి )



కురుమల జనాభాను తక్కువగా చూపిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇకపై విశ్వసించలేమని కెఆర్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బింగి స్వామి తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వం కురుమల జనాభాను కేవలం 7 లక్షల 95 వేలుగా చూపించడం కురుమ సమాజంపై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని ఆయన అన్నారు.కురుమల అసలు జనాభా చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా తగ్గించి చూపించడం ద్వారా వారి హక్కులను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం,అలాగే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.కులాన్ని నమ్ముకొని ఎదిగిన వారు,ఇప్పుడు అదే కులాన్ని మోసం చేసే ద్రోహులుగా మారారని విమర్శించారు.త్వరలో కురుమ రిజర్వేషన్ల పోరాట సమితి ఆధ్వర్యంలో సమగ్ర కురుమల జనాభా లెక్కింపు చేపట్టి నిజాలను బయటపెడతామని బింగి స్వామి తెలిపారు.



## శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

గజ్వేల్ :17 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు



అందజేశారు.ఈ సందర్భంగా పురోహితులు నంద బాల శర్మ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని పురాతన శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం దాతల సహకారంతో సర్వాంగ సుందరంగా నిర్మితమవుతుందని అందులో భాగంగా ఇటీవల రాజశ్యామల దేవి,కాల భైరవ, రాహు కేతువుల ప్రతిష్ట నిర్వహించి 40 రోజులు పూర్తయిన సందర్భంగా మండల పూజా కార్యక్రమాలు,అభిషేక కార్యక్రమాలు హోమం,నిర్వహించడం జరిగిందని లోకకళ్యాణం కోసం అమ్మవారి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీధర్,కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,నేతి సంతోష్,కైలాస ప్రభాకర్,హనుమండ్ల నాగరాజు నేత, తలకొక్కుల ప్రేమ్ కుమార్, అత్తెల్లి నాగేంద్రం, రాజేశం, సంతోష్,నాగరాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి గ్రామ పంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి

జూలూరుపాడు : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూలూరుపాడు రైతు వేదికలో మండల స్థాయి సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించగా, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో రహదారుల భద్రత అర్రైవ్ అ లైవ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళ సంఘాలు వంటి వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు సభలో తెలియజేశారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతమవుతోందన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులు సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యను మధ్యలో ఆపివేసిన (డ్రాప్‌అవుట్) విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్చే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, వేసవి తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో, కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

# కుల రహిత సమాజం కోసం పోరాడుదాం

**-ఈనెల 19న సంగారెడ్డిలో జరిగే కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలి**

**-సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు.**




సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజా కలం):

ఈనెల 19న సంగారెడ్డి పట్టణంలో జరిగే కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ సంగారెడ్డిలోని సుందరయ్య భవన్లో పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ ఈనెల19న సంగారెడ్డి లోని అంబేద్కర్ భవనం ఆవరణంలో కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు (ఆట పాట మాట) కార్యక్రమం జరుగుతుందని జయప్రదం చేయాలని అన్నారు 78 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రజల మధ్య కులమత వైశమ్యాలు కొనసాగడం విచారకరమని, సాటి మనుషులంతా నాతో సమానమనే సమానత్వ భావనను పెంపొదించడానికి కులరహిత సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు

ప్రపంచంలో ఎక్కడా లేని కులం మన దేశంలో కులపరమైన గౌరవాలు అవమానాలు కొనసాగిస్తుందని సాటి మనిషిని మనిషిగా చూడలేని నీచపు సంస్కృతి కులంలో దాగి ఉందని అన్నారు అనేక దేశాలు అనేక ఆధునిక పద్ధతులలో జీవనం కొనసాగిస్తుంటే మనదేశంలో మాత్రం నేటికీ కులం మతం పేరిట సాటి మనుషులను మనిషిగా గౌరవించని పరిస్థితి నెలకొందన్నారు కుల రహిత సమాజం ద్వారా మాత్రమే భారతీయ సమాజం పురోభివృద్ధి చెందుతుందని చెప్పారు.

రాష్ట్రంలో వీడీసీల పేరిట అట్టడుగు తరగతులపై దౌర్జన్యాల కొనసాగుతున్నాయని తక్షణమే ప్రభుత్వం విడిసి లను నిషేదించాలని డిమాండ్ చేశారు గత పదేండ్ల కాలంలో 143 కుల దురహంకార హత్యలు జరిగాయని దళితులు పేదలపైన రోజురోజుకి దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని చెప్పారు దళితులపై దాడులు అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు

కులరహిత సాంస్కృతిక ఉద్యమాలలో కుల వివక్ష అంటరానితనాన్ని వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కవులు కళాకారులు మేధావులు భాగస్వాములు కావాలని ఈనెల 19న సంగారెడ్డిలో జరిగే కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం శివకుమార్ పి అశోక్ రైతు సంగం జిల్లా అధ్యక్షులు రాజయ్య వృత్తి సంఘాల జిల్లా నాయకులు ఎస్ రమేష్ గౌడ్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ మైపాల్ జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్ జయరామ్ ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాస్ నరేష్ శ్రీహరి దత్తు తదితరులు పాల్గొన్నారు



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

హైదరాబాద్,ఏప్రిల్ 17(ప్రజా కలం ప్రతినిధి)

కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్, మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం సంయుక్త ఆధ్వర్యంలో కిమ్స్ సన్‌షైన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీధర్ కస్తూరి,కిమ్స్ సన్‌షైన్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ చందర్ తేజవత్, సీఓఓ డాక్టర్ సుధాకర్ జాదవ్ లతోపాటు ప్రత్యేక వైద్యులతో కలిసి శుక్రవారం కాచిగూడ లోని మున్నూరుకాపు(కాపు) విద్యార్థి వసతిగృహంలో ఆర్థో స్పెషలైజేషన్‌తో ఒక ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.ప్రజల ఎముకలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే లక్ష్యంతోనే ఈ ఉచిత క్యాంపు ఏర్పాటు చేసినట్లు కిమ్స్ సన్ షైన్ డైరెక్టర్ శ్రీధర్ కస్తూరి వెల్లడించారు. రోగులకు బీపీ,షుగర్, బీఎండీ వంటి సేవలను ఉచితంగా పరీక్షలు చేసినట్లు ఆయన తెలిపారు.కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ నిర్వహించిన పది నెలల సుదీర్ఘ వైద్య శిబిరాలలో ఇది రెండవదన్నారు. మున్నూరుకాపు విద్యార్థి నివాస గృహం ట్రస్ట్ డీడ్ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్న ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని మున్నూరుకాపు విద్యార్థి నివాస గృహం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంజనా రెడ్డి హామీ ఇచ్చారు.ఈ శిబిరంలో కిమ్స్ సన్‌షైన్ డాక్టర్ గాయత్రి,నర్సింగ్ సిబ్బంది ఆర్య,నీను,బిఎంఎస్ మోహన్,అసిస్టెంట్ మేనేజర్స్ ఉదయ్, సురేష్,వ్యవస్థాపక ట్రస్టీల కుటుంబ సభ్యులు దడువై రాఘవేందర్, ఏనుగుల మాణిక్ ప్రభు,ఆకుల పాండురంగారావు, మంద సూర్యప్రకాష్,రాధాకృష్ణ, డా.రామచందర్,డా. అనురాధ,పెద్ద ఎత్తున రోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 17.

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసి పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట భోజన విరామ



సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్జిటియు రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ జూన్ 2లోపు పీఆర్‌సీ ప్రకటించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, ఉద్యోగులకు హెల్త్ స్కీమ్‌ను తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, టిపియుఎస్ ప్రధాన కార్యదర్శి రవి, పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి కనకారెడ్డి, ఎల్కల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ఉపాధ్యాయులు నరేష్, కరుణాకర్, ప్రవీణ్ కుమార్, నవీన్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా ప్రదర్శన వేదికగా సాధన-2026



పటాన్ చేరు ఏప్రిల్ 17 (ప్రజా కలం )ప్రతినిధి

లలిత, ప్రదర్శన కళల విభాగం విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే 'సాధన-2026'ను శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం డ్యాన్స్ స్టూడియోలో ఉత్సాహభరితంగా నిర్వహించారు. హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ హ్యూమాని టీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం అధ్యాపకులు కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడి, థియేటర్, లలిత కళలలోని మైనర్, ఓపెన్ ఎలెక్టివ్ కోర్సులలో చేరిన విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు సెమిస్టర్ చివరి ప్రాక్టికల్ పరీక్షలలో భాగంగా విద్యార్థులు తమ అభ్యాసాన్ని, కళాత్మక ఎదుగుదలను ప్రతిబింబించేలా ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చారు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కూచిపూడి భరతనాట్యం థియేటర్ ఆర్ట్స్ విభాగాల నుంచి పాల్గొన్నవారు తమ అకడమిక్ మూల్యాంకనంలో భాగంగా అద్భుతమైన వేదిక ప్రదర్శనలు ఇచ్చారు కూచిపూడి విభాగానికి డాక్టర్ వై.లలిత సింధూరి, వైష్ణవి ప్రతివాది మార్గదర్శకత్వం వహించగా భరతనాట్యం ప్రదర్శనలకు అంజు అరవింద్ మార్గదర్శకత్వం వహించారు నాటక కళల ప్రదర్శనలకు డాక్టర్ శ్యామ్ ప్రకాష్ నాయకత్వం వహించగా, కర్ణాటక సంగీత విద్యార్థులకు మృదురవళి దర్భ మార్గదర్శకత్వంలో శిక్షణ ఇచ్చారు. మృదంగంపై చంద్రకాంత్, వయోలిన్ పై వాసు అందించిన ప్రత్యక్ష సంగీత సహకారంతో ఈ ప్రదర్శనలు మరింత సుసంపన్నమయ్యాయి ఈ కార్యక్రమానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రతి ప్రదర్శన దాని కళాత్మక నైపుణ్యానికి, భావ గాఢతకు విస్తృత ప్రశంసలను అందుకుంది.

## తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల నిరసన

కూకట్‌పల్లి, ఏప్రిల్ 17, ప్రజా కలం ప్రతినిధి:

టీజీఇజేఏసీ పిలుపుమేరకు కూకట్‌పల్లి మండల జేఏసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నేడు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మేడిపల్లి లో భోజన విరామ సమయంలో సమావేశమై, అనంతరం కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని తమ డిమాండ్లపై ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ నివేదికను తెప్పించి అందరికి



అమోదయోగ్యమైన పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యూ మండల అధ్యక్షులు ఎం వెంకట్, ప్రధాన కార్యదర్శి విట్టల్, టి ఎస్ యూ టి ఎఫ్ జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్, మండల అధ్యక్షులు బి విఠల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు, ఎస్ టి యూ అధ్యక్షుడు జెడ్ రవీందర్, కృష్ణ గోపాల్, టి ఎస్ యూ టి ఎఫ్ గౌరవ అధ్యక్షులు మస్తాన్, కాంప్లెక్స్ కన్వీనర్లు రాజశేఖర్, రమేష్, రాధిక మరియు భారీ సంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

## పార్లమెంట్ లో బీజేపీ ప్రవేశ పెట్టిన బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

**- నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా బిల్లులో ఉన్న లోపాలను సరి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ.**

**-ర్యాలీలో పాల్గొన్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.**



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా కలం):

హిస్సా చోరీపై రాహుల్ గాంధీ పార్లమెంట్ బీజేపీ వ్యతిరేకంగా పోరాడుతున్నా రాహుల్ గాంధీకి మద్దతుగా పోరాటానికి ఇందిరా గాంధీ ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన సంగారెడ్డి నుంచి మద్దతుగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా బిల్లుపై రాజకీయ కుట్ర జరుగుతోందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కొన్ని ప్రశ్నలు లేవనెత్తారనీ గుర్తు చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల హక్కులను అంచెలంచెలుగా కాలరాస్తుంది వచ్చే ఎన్నికల్లో ఓటు బ్యాంకుని కంట్రోల్ లో ఉంచుకునేందుకు నియోజకవర్గాల పునర్విభజనకి ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. ఎవరికి ఓటు వేసినా బిజెపికి ఓటు పడేటట్టు ఈవిఎం లని డిజైన్ చేస్తున్నారు. 4 సారి అధికారంలోకి వచ్చేందుకు ఎలక్షన్ కమిషన్ ని తన గుప్పిట్లో పెట్టుకుంటున్నారు. మహిళా బిల్లుని యుపిఏ హయాంలోనే సోనియాగాంధీ ప్రవేశపెట్టారని మహిళా బిల్లుని మొదట తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీనే మహిళా బిల్లులో ఉన్న లోపాలను సరి చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ బిల్లులో రాజకీయ కుట్ర కోణం ఉన్నట్టు రాహుల్ గాంధీ చెప్పారు. ఆ లోపాలను సరి చేసిన తర్వాతే మహిళా బిల్లుని ప్రవేశపెట్టాలన్నది కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. బీజేపీ చేస్తున్న హిస్సా చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పార్లమెంట్లో పోరాడుతున్నారని అన్నారు. ప్రజలంతా అప్రమత్తమై ఆయనకు మద్దతుగా నిలవాలని కోరారు. ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తూ నాలుగో సారి అధికారంలోకి రావడానికి బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని అన్నారు. మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు. ఇందులో లోపాలు ఉన్నాయి, సరిదిద్దాలని రాహుల్ గాంధీ పార్లమెంట్ లో పోరాడుతున్నారని దేశప్రజల స్వేచ్ఛా, స్వాతంత్రాలను అంచెలంచెలుగా లాగేసుకునే ప్రయత్నం బిజెపి చేస్తోంది. దీనికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతున్నారని అన్నారు.




## గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం తప్పనిసరి: సిడిపిఓ సరిత.



సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 17 : రాబోయే తరం ఆరోగ్యవంతంగా ఉండాలంటే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం అత్యంత అవసరమని గజ్వేల్ ప్రాజెక్ట్ సిడిపిఓ సరిత అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రామారం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామారం సర్పంచ్ ఉషిగారి స్వామి గౌడ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయని, చిన్నారుల సంపూర్ణ అభివృద్ధికి పోషకాహారం, ఆటలు, పాటలు, ప్రేమతో కూడిన విద్య ఎంతో అవసరమన్నారు. అంగన్వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల మేధస్సు, జ్ఞాపకశక్తి, చదవడం, రాయడం సామర్థ్యాలు పెంపొందించేందుకు అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతో పాటు బొమ్మలు వేయించడం, మాట్లాడించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే చిరుధాన్యాలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఏప్రిల్ 9 నుంచి 23 వరకు పోషణ పక్వాడ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బాలింతలు, చిన్నారులకు హెల్త్ చెకప్‌లు చేపడుతున్నామని తెలిపారు. రక్తహీనత నివారణకు రాగులు, జొన్నలు, పెసర్లు, సజ్జలు, ఉలువలు, పప్పులు వంటి పోషకాహారాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన, గర్భిణీలకు సీమంతం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లకు నూతన మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ షబానా, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి బాలయ్య, ఉపసర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేయడమే సోషల్ రిఫార్మేషన్ లక్ష్యం.

**సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.**

సిద్దిపేట ఏప్రిల్ 17, ప్రజా కలం ప్రతినిధి:

సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ నాలుగు సంవత్సరాల సేవా చరిత్ర మట్టిలో మొలిచిన ఓ చిన్న ఆశ... ఈ రోజు మహావృక్షంగా మారిన కథ... సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అనే పేరు సమాజం గుండెల్లో నిలిచిన మహోన్నత గీత... నాలుగు సంవత్సరాల ప్రయాణం చిన్నది కాదు, ప్రతి అడుగు ఒక సేవా చరిత్ర... అనాథల కన్నీళ్లలో ఆశలు నింపి, నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన దీపం... పేద కుటుంబాల్లో పుస్తె మెట్టెలు అందించి, ఆడపిల్లల కలలకు కొత్త దారులు చూపించి... పెళ్లి చీరలతో గౌరవాన్ని కాపాడి, బియ్యంతో ఆకలికి సమాధానం ఇచ్చిన భరోసా... అనాథ పిల్లలకు అండగా నిలిచి, చనిపోయిన కుటుంబాలకు చేయూతగా మారి... బాధల మధ్య నిలిచిన వారికి భరోసా ఇచ్చి, నిస్వార్థ సేవతో జీవితాలను మార్చిన దీపస్తంభం. ఇది కేవలం ఒక ఫౌండేషన్ కాదు... ఇది ఒక కుటుంబం... ఒక ఆశ్రయం... ప్రతి కన్నీటిలో ఓ తుడుపు,ప్రతి హృదయంలో ఓ నమ్మకం. నాలుగు సంవత్సరాలు గడిచినా ఈ సేవకు అంతం లేదు... ఇంకా ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపే ఒక అఖండ జ్యోతి ఇది. ఈ శుభ సందర్భంలో మన హృదయం చెప్పేది ఒక్కటే ఈ సేవా మార్గం ఎప్పటికీ ఆగకూడదు. ఈ వెలుగు మరింత విస్తరించాలి. ఇంకా ఎన్నో హృదయాల్లోబి వెలుగులు నింపాలి. సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ సేవకు ప్రతిరూపం... మానవత్వానికి చిరునామా. నాలుగు సంవత్సరాల విజయానికి హృదయ పూర్వక అభినందనలు ఇంకా ఎంతో కాలం ఈ సేవ కొనసాగాలి..





## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

### మహేశ్వరం మార్కెట్ చైర్మన్ కృష్ణ నాయక్ ని సన్మానించిన కందుకూరు మండలం ఎస్టీ సెల్ యూత్ అధ్యక్షుడు ఆర్ శంకర్ నాయక్

మహేశ్వరం, ఏప్రిల్ 17,(ప్రజా కలం)

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కందుకూరు మండలం ఎస్టీ సెల్ యూత్ అధ్యక్షుడు ఆర్ శంకర్ నాయక్ అన్నారు. మహేశ్వరం మార్కెట్ చైర్మన్ కృష్ణ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అందరి సహకారం తీసుకుంటూ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్ సహకారంతో అదేవిధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ చాలా ఆలు సూచనలతో పార్టీ అభివృద్ధి కోసం నా వంతు కృషి నిరంతరం చేస్తానని ఆర్ శంకర్ నాయక్ అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కారం కోసం ప్రజలతో మమేకపై ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తానని శంకర్ నాయక్ అన్నారు.

## తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై ఆగ్రహం

### ఓయూలో పిండ ప్రదానం

సికింద్రాబాద్:ఏప్రిల్ 17:ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తీరుపై తెలంగాణ జాగృతి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ వ్యాఖ్యలకు నిరసనగా ఉస్మానియా



యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఆయనకు పిండ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి కందుల మధు, టీజేఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గుమ్మడి క్రాంతి కుమార్ మాట్లాడుతూ..స్వరాష్ట్రం పై విషం కక్కుతున్న తేజస్వీ సూర్య తక్షణమే తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.?వేలాది మంది అమరుల ప్రాణ త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణపై అవగాహన లేకుండా మాట్లాడితే సహించేది లేదని వారు స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి రాష్ట్ర అస్తిత్వాన్ని కించపరిచేలా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు.మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు పున రావృతమైతే భౌతిక దాడులకైనా వెనకాడబోమని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాగృతి నేతలు సాయి నేత, మంతెన మధు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ని కలిసిన మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు

### సర్పంచ్ మునగపాటి నవీన్ సీనియర్ నాయకులు

### కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్,పోతర్ల అంబయ్య యాదవ్

మహేశ్వరం, ఏప్రిల్ 17,(ప్రజా కలం)

యాచారం మండలం మేడిపల్లి ఫార్మా భూముల విషయంలో ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి కి సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి.కుమారుడు బి ఆర్ ఎస్ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి( బంటి )తో పాటు ముఖ్య నాయకులను అరెస్ట్ చేసి మహేశ్వరం పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది.మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో మహేశ్వర బి ఆర్ ఎస్ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి( బంటి) ని కలవడం జరిగింది. కలిసిన వారిలో సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోరల రమేష్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కరొళ్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్, మహేశ్వరం పట్టణ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజు, డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ దుద్దు కృష్ణ యాదవ్, అవులకాడి శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.







## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### - రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. - అదనపు కలెక్టర్ మాధురి .


సంగారెడ్డి ప్రతినిధి ,ఏప్రిల్ 17,( ప్రజాకలం ) :

జిల్లాలో రబి-యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏపీఎంలు, ప్యాక్స్ సెక్రటరీలు, వ్యవసాయ అధికారులు, పీపీసీ, ఐకేపీ సెంటర్ల ఇన్‌చార్జిలు, తూనికలు కొలతల శాఖ అధికారులు, రవాణా శాఖ అధికారులు, సహకార శాఖ అధికారులు,ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు,ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ .... జిల్లాలో 2025-26 రబీ సీజన్‌లో మొత్తం 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో దొడ్డురకం ధాన్యం 2 లక్షల మెట్రిక్ టన్నులు, సన్నరకం ధాన్యం 20 వేల మెట్రిక్ టన్నులు ఉండనున్నాయని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2,389, కామన్ రకానికి రూ. 2,369 నిర్ణయించినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2,389, అదనంగా రూ. 500 బోనస్ తో రూ . 2,889 లు , అందించనున్నట్లు తెలిపారు . రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కోసం మొత్తం 226 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించినట్లు వెల్లడించారు. వీటిలో ఐకేపీ ఆధ్వర్యంలో 97, ప్యాక్స్ ఆధ్వర్యంలో 97, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 31, ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో ఒక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో తార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు, తేమ కొలిచే మీటర్లు వంటి మౌలిక సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సెంటర్ నిర్వాహకులు ప్రతిపాదించిన రైస్ మిల్లర్లకు మాత్రమే ధాన్యాన్ని లారీల ద్వారా తరలించాలని, సొంత రవాణా వాహనాలు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. గతంలో తలెత్తిన లోటుపాట్లను సరిచేసుకుని ఈసారి పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అన్నారు.

ఆన్లైన్ ట్యాబ్ నమోదు ప్రక్రియలో ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సీరియల్ నంబర్లు కేటాయించాలని పేర్కొన్నారు . అకాల వర్షాల సమయంలో ధాన్యాన్ని రక్షించే బాధ్యత సెంటర్ ఇన్‌చార్జిలదేనని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లతో సమన్వయం చేసుకుని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ సౌకర్యాలు, తేమ పరీక్షలు, గన్ని బ్యాగుల సరఫరా వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా సహకార శాఖ కిరణ్ కుమార్, ఏ సి ఎస్ ఓ రాజేశ్వర్ , డిపిఎం లు, ఏపీఎంలు, ప్యాక్స్ సెక్రటరీ లు ,వ్యవసాయ అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి--అందోల్ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్యే.

### - సింగూర్ ప్రాజెక్ట్ కింద ఉన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్.



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజా కలం):

సంగారెడ్డి ,అందోల్ నియోజక వర్గాలకు సంబంధించిన పలు కీలక సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కలిసి శుక్రవారం నాడు వినతిపత్రం సమర్పించారు.

అందోల్ ప్రాంత రైతుల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటి అసమాన పంపిణీ కారణంగా అందోల్ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా లెఫ్ట్ కాలువ ద్వారా ఒక్క చుక్క నీరు కూడా విడుదల కాలేదని, మరోవైపు దిగువ ప్రాంతాలు మరియు ఘనపూర్ ఆయకట్టు ప్రాంతాలకు మాత్రం నీరు అందుతున్నదని తెలిపారు. సింగూర్ డ్యామ్‌లో తగినంత నీరు ఉన్నప్పటికీ "రిపేర్ పనులు" పేరుతో ఆలస్యం జరుగుతోందని విమర్శించారు. దీంతో పుల్కల్, అందోల్ మండలాల్లోని విస్తారమైన సాగుభూములు నీటి లేమితో నిర్జీవంగా మారుతున్నాయని పేర్కొన్నారు. గత రెండు యాసంగి సీజన్లలో రైతులు పంటలు వేయకుండా భూములను పాడుబడినట్టే ఉంచాల్సి వచ్చిందని తెలిపారు. ఇటీవల డ్యామ్ నీరు ముందస్తు సమాచారం లేకుండా విడుదల చేయడంతో పోచారం, ముద్దాయిపేట్, పుల్కల్, మిమ్ప్పూర్, ఈసాజీపేట్, గంగోజిపేట్ గ్రామాల్లో వరదలు సంభవించి వందల ఎకరాల పంటలు మునిగిపోయాయని చెప్పారు. అయినప్పటికీ బాధిత రైతులకు ఇప్పటివరకు పరిహారం అందలేదని అన్నారు.

ప్రభుత్వానికి సూచనలు

- రైతులకు "క్రాప్ హాలిడే" లేదా తగిన పరిహారం అందించాలి
- కాలువలు, డ్యామ్ మరమ్మతు పనులను వేగవంతం చేయాలి.
- వచ్చే సీజన్ నుంచి అందోల్ ప్రాంతానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి.
-నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించాలి.

రైతుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కలెక్టర్ ని కోరారు.

సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలు

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నియోజకవర్గంలోని పలు పెండింగ్ పనుల వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, దాని పరిష్కారానికి వెంటనే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కి తెలిపారు.. అలాగే నియోజకవర్గంలో కొనసాగుతున్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఇద్దరు నేతలు ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరిత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి,విజయ్ తదితరులు ఉన్నారు.

## రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు

### - అనుమానాస్పద మృతి వెనుక ఉన్న వాస్తవాలను -ఎన్ రామచందర్ రావు




మహేశ్వరం, ఏప్రిల్ 17,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్ బడంగ్ పేట్ గ్రామ వాస్తవ్యులు క్లస్టర్ 1 బీజేపీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఇటీవల స్వర్గస్తులయ్యారని తెలిసి ఈరోజు ఉదయం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు బిజెపి ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి రామకృష్ణారెడ్డి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రామకృష్ణారెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగిన 150 కోట్ల కుంభకోణాన్ని సాహసోపేతంగా బయటపెట్టిన రామకృష్ణారెడ్డి గారు స్వగృహంలోనే అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం అత్యంత విచారకరమని భారతీయ జనతా పార్టీ అంకితభావం గల నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ కష్ట కాలంలో రామకృష్ణారెడ్డి గారి కుటుంబానికి మరియు కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర శాఖ సంపూర్ణంగా అండగా ఉంటుందని ఈ అనుమానాస్పద మృతి వెనుక ఉన్న వాస్తవాలను వెలికి తీసేలా అత్యంత పారదర్శకమైన విచారణ జరిపించి తీరాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు నివాళులర్పించారు.





## ఎండలకు ఉపశమనం

### మున్సిపల్ కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభం

వేములవాడ, ఏప్రిల్ 17 ( ప్రజా కలం ప్రతినిధి ):వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని వేములవాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, పాదచారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. వేసవి కాలంలో తాగునీటి కొరత తలెత్తకుండా మున్సిపల్ యంత్రాంగం అవసరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరప్రదేశ్ జైళ్లశాఖ మంత్రి ధర్మవీర్ ప్రజాపతిని మర్యాదపూర్వకంగా కలిసిన తుక్కుగూడ బీజేపీ యువ నాయకుడు జాపాల సుధాకర్

మహేశ్వరం, ఏప్రిల్ 17,(ప్రజా కలం)

ఉత్తరప్రదేశ్ జైళ్లశాఖ హోమ్ గార్డు సివిల్ డిఫెన్స్ మంత్రి గారైన ధర్మవీర్ ప్రజాపతి ని ఉత్తరప్రదేశ్ మంత్రి నివాసంలో తుక్కుగూడ బీజేపీ యువ నాయకుడు జాపాల సుధాకర్ కలిసి శాలువా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మీలాంటి నాయకులు మన దేశానికి



అవసరం అని కొనియాడిన జాపాల సుధాకర్ మీలాంటి మహోన్నతమయిన నాయకులు మీరు చేసే మంచి పనులు మీరు చేసే సేవ దేశానికి అవసరమని అన్నారు. ధర్మవీర్ ప్రజాపతి చేసే సమాజ సేవ కార్యకర్తల మీద ప్రేమ మహా అద్భుతమని సుధాకర్ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాటలో నడుస్తున్న ధర్మవీర ప్రజాపతి కి అభినందనలు తెలిపారు.




## లంచ్ అవర్ లో నల్ల బ్యాడ్జిలు నిరసన తెలిపిన ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు

### రాష్ట్ర రెవిన్యూ రికార్డు అసిస్టెంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పోలేమోని మహేష్

### టిఎంజిఈఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్

మహేశ్వరం, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

స్టేట్టిజిఈ జేఏసీ కార్యవర్గ నిర్ణయం మేరకు 17 ఏప్రిల్ 2026 (శుక్రవారం) నాడు లంచ్ అవర్ నిరసన కార్యక్రమం ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు నిర్వహించారు.ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులందరూ కలిసి నల్ల బ్యాడ్జిలు ధరించి మాడ్గుల మండల తహసీల్దార్ వినయ్ సాగర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ప్రధాన డిమాండ్లు: పి ఆర్ సి అమలు 2 జూన్ 2026 లోపు పూర్తి చేయాలి పెండింగ్ బిల్లులు బకాయి ఉన్న అన్ని చెల్లింపులను తక్షణమే విడుదల చేయాలి హెల్త్ కార్డులు ఉద్యోగులకు పని చేసే హెల్త్ కార్డులు అందించాలి ఓ పి ఎస్ పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి అని ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మన ఐక్యతను ప్రదర్శిస్తూ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ రికార్డు అసిస్టెంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్ మడ్గుల్ మండల అధ్యక్షుడు నవీన్ గా ప్రదానకార్యదర్శి కిషోర్, సంఘ సభ్యులు రామలింగం,శశికళ, మడ్గుల మండల అధ్యక్షుడు నవీన్ గారు,ప్రదానకార్యదర్శి కిషోర్, సంఘ సభ్యులు రామలింగం,శశికళ, అధ్యక్షులు దేవయ్య , సత్యనారాయణ,అధ్యక్షులు నవీన్, మాడ్గుల మండల్ అధ్యక్షులు మెట్టు వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి పోలేమోని మహేష్ ముదిరాజ్, ఇంచార్జ్ ఆర్ ఐ పోలే యాదయ్య జూనియర్ అసిస్టెంట్ భార్గవ్ విజయ బంటు జగదీష్, యారా జంగయ్య తల్లారి యాదగిరి, సబిత పరకాల రికార్డు అసిస్టెంట్ లావణ్య,వీఆర్ఏలు గంగి వెంకటయ్య గౌస్ పాషా పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి అనుమానస్పద మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి

**-జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**

**-శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ కి వినతిపత్రం అందజేసిన**

**-జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**

మహేశ్వరం, ఏప్రిల్ 17,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ క్లస్టర్ 1 బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి



ఇటీవల తన స్వగృహంలోని అనుమానస్పద స్థితిలో మృతి చెందడం పై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి రాజేష్ స్పందిస్తూ పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ బిజెపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి.

**-రెండు రాష్ట్రాల ప్రజలకు బిజెపి బహిరంగ క్షమాపణ చెప్పాలి.**

**- పాకిస్థాన్ తో తెలంగాణ ను పోల్చడం సరియైనది కాదు.**

**-సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి డిమాండ్.**

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 17( ప్రజాకలం):

పార్లమెంటు సాక్షిగా బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును, భారత దేశ విభజనతో పోలుస్తూ చేసిన వ్యాఖ్యలను సిపిఎం సంగారెడ్డి ఏరియా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. బ్రిటిష్ వారు భారతదేశాన్ని, పాకిస్తాన్‌ను విడగొట్టిన పద్ధతిలోనే ఆంధ్ర-తెలంగాణ విభజన జరిగిందని తేజస్వీ సూర్య మాట్లాడటం ఆయన అజ్ఞానానికి, తెలుగు ప్రజల పట్ల ఉన్న చులకన భావానికి నిదర్శనం. దశాబ్దాల పోరాటాలు, వందలాది మంది బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణను ఒక దేశ విభజన నాటి రక్తపాతంతో పోల్చడం అత్యంత హేయం. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ ఒకవైపు తామే తెలంగాణ ఇచ్చామని, ఇక్కడ 'విమోచన దినోత్సవాలు' జరుపుకుంటామని చెప్పుకునే బిజెపి నాయకులు పార్లమెంటులో మాత్రం రాష్ట్ర ఏర్పాటును అవమానపరిచేలా మాట్లాడటం వారి రెండు నాలుకల ధోరణికి నిదర్శనం. నాడు బిల్లుకు మద్దతు పలికిన వెంకయ్య నాయుడు, సుష్మా స్వరాజ్ వంటి నేతల నిర్ణయాలను ఇప్పుడు తేజస్వీ సూర్య తప్పుబడుతున్నారా? మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వంటి కీలక అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు, దక్షిణాది రాష్ట్రాల హక్కుల గురించి మాట్లాడకుండా.. ఇలాంటి విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం ద్వారా చర్చను పక్కదారి పట్టించాలని బిజెపి చూస్తోంది. కేంద్ర మంత్రులుగా ఉన్న తెలంగాణ బిజెపి నేతలు తమ పార్టీ ఎంపీ రాష్ట్రాన్ని అవమానిస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు? రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కూడా ఈ వ్యాఖ్యలను సమర్థించేలా మాట్లాడటం సిగ్గుచేటు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, తెలుగు ప్రజలకు



బహిరంగ క్షమాపణ చెప్పాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోంది. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిస్తున్నాం.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం.

**- సర్పంచ్ లు, ప్రజాప్రతినిధుల తో సమావేశం.**

**-మద్యం తాగి చేయమని ప్రతిజ్ఞ చేయించారు.**

**- ఎస్ఐ లవ కుమార్ .**

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాకలం):

సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎస్సై లవ కుమార్ అన్నారు .రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన వట్టిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్పంచులు ప్రజాప్రతినిధులతో వాహనదారులతో సమావేశం నిర్వహించారు.రోడ్డు భద్రతా వారో త్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పి స్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీహరి సర్పంచులు ప్రజా ప్రతినిధులు పోలీస్ సిబ్బంది వాహనదారులు ఉన్నారు.




**రామంతపూర్ హెచ్‌పీఎస్ ఎదుట పేరెంట్స్ ఆందోళన,**

# ఏకంగా 141 ఫీజు పెంపు పై ఆగ్రహం

**- పేరెంట్-టీచర్ అసోసియేషన్‌ను ఏర్పాటు పై కరువైన స్పందన**

**- ప్రదర్శనకే పరిమితమైన క్రీడా సౌకర్యాలు - 14 ఏళ్లుగా ప్రిన్సిపాల్ పదవిలోనే**



హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్) రామంతపూర్ బ్రాంచ్ వద్దతీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాఠశాల యాజమాన్యం విపరీతంగా పెంచిన ఫీజులకు వ్యతిరేకంగా వందలాది మంది తల్లిదండ్రులు పాఠశాల ప్రధాన ద్వారం వద్ద భారీ ఎత్తున ధర్నా చేపట్టారు. వచ్చే ఏడాది నుంచి ఫీజు పెంచుతామని యాజమాన్యం తెలిపింది. ఏకంగా 141 శాతం ఫీ పెంచడాన్ని తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకిం చారు.మరోవైపు గత ఏడాది కాలంగా చర్చల పేరుతో యాజమాన్యం కాలయాపన చేస్తోందని ఆరోపిస్తూ, తల్లిదండ్రులు అధికారికంగా ఫీజు సమ్మెను ప్రకటించారు. యాజమాన్యం తీరుపై విసిగిపోయిన వారు తమ డిమాండ్లు నెరవేరే వరకు నయా పైసా చెల్లించేది లేదని స్పష్టం చేశారు. ఈ నిరసనలో భాగంగా పేరెంట్స్ కోర్ కమిటీ సభ్యులు భయంకరంమైన గణాంకాలను వెల్లడించారు. గత నాలుగేళ్ల కాలంలో పాఠశాల ఫీజులను ఏకంగా 141 శాతం పెంచినట్లు వారు ఆరోపించారు. 2021లో ఒక విద్యార్థికి సుమారు 83,630 రూపాయలుగా ఉన్న వార్షిక ఫీజు, 2025 నాటికి 2,01,628 రూపాయలకు పెంచారని వెల్లడించారు.ఇక పాఠశాల నిర్వహణ అవసరాలకు మించి నిధులు వసూలు చేశారని, కాబట్టి వచ్చే ఐదేళ్ల వరకు ఫీజులను ఏమాత్రం పెంచకూడదని పిల్లల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో హెచ్‌పీఎస్ బేగంపేట బ్రాంచ్ తల్లిదండ్రుల సంఘీభావం తెలిపారు.ఫీజు పెంపును ఉపసంహరించు కున్నట్లు రాతపూర్వక హామీ ఇచ్చే వరకు మొదటి విడత ఫీజులను నిలిపివేయాలని రెండు బ్రాంచ్‌ల విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఫీజుల భారం, పాఠశాల పాలనా వైఫల్యాల పై కూడా తల్లిదండ్రులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ గత 14 ఏళ్లుగా అదే పదవిలో కొనసాగుతు న్నారని, పదవీ విరమణ వయస్సు దాటినప్పటికీ ఎక్స్‌టెన్షన్ పేరుతో బాధ్యతల్లో ఉండటం వల్లే పాలనా యంత్రాంగం కుప్పకూలిందని ఆరోపించారు. తక్షణమే ప్రిన్సిపాల్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో క్రీడా సదుపాయాలు కేవలం ప్రదర్శనకే పరిమితమయ్యాయని,నాణ్యమైన ఆహారం అందడం లేదని,కనీసం చట్టబద్ధమైన పేరెంట్-టీచర్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేయలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం తన మొండివైఖరిని వీడకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని తల్లిదండ్రులు హెచ్చరించారు.



# బాల్క సుమన్‌పై కాంగ్రెస్ ఘాటు హెచ్చరిక

**-చుట్టపు పర్యటనలు ఆపు... అవాకులు చవాకులు మానుకో!"**

**-వేములవాడలో డ్రామాలు నడవవు... ప్రజలు గమనిస్తున్నారు.**

వేములవాడ, ఏప్రిల్ 17 ( ప్రజా కలం ప్రతినిధి) : వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన వ్యాఖ్యలను ఖండించారు.మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, గత పదేళ్లలో వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించారు. ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎన్నికైన తరువాత సుమారు రూ.700 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి రూ. 150 కోట్లు, రోడ్ల విస్తరణకు రూ. 46 కోట్లు కేటాయించామని వివరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలను అమలు చేయలేదని ఆరోపించిన ఆయన, మూడో బ్రిడ్జి, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, మల్కాపేట రిజర్వాయర్, గుడి చెరువు వంటి పనులను పెండింగ్‌లో పెట్టిందని అన్నారు. ప్రస్తుతం ఆ పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. "అప్పట్లో ప్రజల సమస్యలను పరిష్కరించని మీరు, ఇప్పుడు విమర్శలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. అనంతరం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బాల్క సుమన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు."మా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజల మధ్య ఉండే నాయకుడు. గతంలో మీరు ఆయన నాయకత్వాన్ని ప్రశంసించిన విషయాన్ని మర్చిపోవద్దు. ఇప్పుడు విమర్శలు చేయడం మీ స్థాయికి తగదని విమర్శించారు.ఇక బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన హామీలు అమలు కాలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దళితులకు రూ. 10 లక్షలు, మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి వాగ్దానాలు నెరవేరలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం దేవస్థానం అభివృద్ధి, రోడ్ల విస్తరణ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, చౌరస్తాల అభివృద్ధి వంటి పనులు చేపడుతోందని తెలిపారు.బాల్క సుమన్ ఇక్కడికి వచ్చి అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకోమన్నారు, ప్రజలు మీ చుట్టపు పర్యటనలను గమనిస్తున్నారు. నిజంగా సేవ చేయాలనుకుంటే ఇక్కడే ఉండి సూచనలు ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఆర్సీ ని జూన్ 2 లోపు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ కే. రామారావు




రంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ సమరశంఖం పూరించింది.జిల్లాలోని అన్ని మండల, డివిజన్ మరియు జిల్లా కేంద్రాలలో శుక్రవారంనాడు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ , కార్మిక పెన్షనర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. 2వ పి.ఆర్.సి కమిటీ వేసి 30 నెలలు గడుస్తున్నా నివేదిక రాకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ, వెంటనే నివేదికను తెప్పించి 51% ఫిట్‌మెంట్‌తో జూన్ 2వ తేదీలోపు 2వ పి.ఆర్.సిని అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 13,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. కొత్త (ఎంప్లాయిస్ హెల్త్ స్కీం) విధానాన్ని. వెంటనే అమల్లోకి తీసుకురావాలి. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం నగదు రహిత చికిత్సను తక్షణమే అందుబాటులోకి తేవాలి.ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ముఖ్యంగా కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారికి వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయాలి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15.25 లక్షల ఉద్యోగుల, పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ 4 ప్రధాన డిమాండ్లతో పాటు ఇతర 64 పెండింగ్ అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జేఏసీ విజ్ఞప్తి చేస్తోంది. లేని పక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటించబడుతుందని తెలియజేశారు. తదనంతరం నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరాండం సమర్పించి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డా కే రామారావు,శ్రీనేష్ కుమార్ నోరి, మహేందర్ రెడ్డి,ప్రవీణ్, గోపాల్ నాయక్, పూర్ణచందర్, శాంతి శ్రీ, సైదమ్మ, రాకేష్,యశ్వంత్,అనిత, అలివేలు, రమేష్, వెంకటస్వామి, రంగయ్య, మసూద్ అలీ, నరసింహ, విశ్వనాథం, సుధాకర్, నరసయ్య, గాలయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్, జీవన్, కృష్ణారెడ్డి,, జగన్మోహన్, రాఘవేందర్, శేఖర్ రెడ్డి, పాండు, యాదగిరి, రాములు, రాజు, బాలకృష్ణ, గోవర్ధనాచారి, చంద్రయ్య, లక్ష్మయ్య, డేవిడ్, మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



**రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి అనుమానస్పద మృతి పై**

# సమగ్ర విచారణ జరిపించాలి

**- జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**

**- శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్‌కి వినతిపత్రం అందజేసిన**


**- జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**

మహేశ్వరం, ఏప్రిల్ 17,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ క్లస్టర్ 1 బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఇటీవల తన స్వగృహంలోని అనుమానస్పద స్థితిలో మృతి చెందడం పై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ శుక్రవారం నాడు రంగారెడ్డి



జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి రాజేష్ స్పందిస్తూ పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ బిజెపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సర్పంచ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ కొయ్యల వినోద రాజా గౌడ్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ మేరకు గ్రామానికి చెందిన సింగసాని రాజులుకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అతడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద రాజగౌడ్ మాట్లాడుతూ ఆపద సమయంలో సీఎంఆర్ఎఫ్ రోగులకు అండగా నిలుస్తుంది అన్నారు. సర్పంచ్ వెంట ఉప సర్పంచ్ రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెంట అంజయ్య ఉన్నారు.

## పనిచేసే కార్మికులకే లేబర్ కార్డు ఇవ్వాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా కలం : నిజమైన భవన నిర్మాణ రంగ కార్మికులకు మాత్రమే లేబర్ కార్డు మంజూరు చేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా ఇన్చార్జి



మర్లు సాయిబాబా అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ శివారులోని లింగారెడ్డి పేట సొసైటీ కార్యాలయం వద్ద జరిగిన భవన నిర్మాణ రంగ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాన్స్వాడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గ్రామపంచాయతీ, మండల కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం లో సర్వే చేసిన తర్వాతనే కొత్త లేబర్ కార్డులు మంజూరు చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం లేబర్ వెల్ఫేర్ బోర్డు నుండి కష్టపడి పని చేసే కార్మికులకు మాత్రమే 55 సంవత్సరాలు నిండిన తర్వాత 5,000 పెన్షన్ సౌకర్యం అందించాలన్నారు. అలాగే ప్రతి కార్మికుడికి పది లక్షల సబ్సిడీ రుణాలు అందజేయాలని, ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే శిలాఫలకంలో మేస్త్రీల పేర్లు రాయాలని డిమాండ్ చేశారు. మేస్త్రీలకు ప్రతి మండలంలో కార్మిక కాలనీ నిర్మించి ఇవ్వాలన్నారు. సమావేశంలో బి ఎన్ ఆర్ కే ఎస్ నాయకులు సాయిలు, కాంతారావు, దుర్గా సింగ్, లక్ష్మణ్, కరీం, బాబు, ప్రతాప్, పోచయ్య, గోపాల్, బాబురావు, జయరాములు పాల్గొన్నారు.

## లింగంపేటలో కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ....

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలో శుక్రవారం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ చేసినట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు తప్పనిసరిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇన్సూరెన్స్ పొందాలంటే భవన ఇతర నిర్మాణ రంగాల సంక్షేమ మండలి ద్వారా జారీ చేస్తున్న లేబర్ కార్డు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. అనుకోని ప్రమాదం ఏదైనా జరిగితే లేబర్ కార్డు ఉంటే ఆ కుటుంబానికి ఆసరాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఇన్సూరెన్స్ పొందవచ్చని తెలిపారు. నిర్మాణ రంగంలో ఉన్న కార్మికుల ఇంట్లో శుభ కార్యక్రమాలు జరిగిన కార్మికుని ఇద్దరు కూతుర్ల పెళ్లికి 30వేలు, ఇద్దరు కూతుర్ల రెండు కానుపులకు 30వేల చొప్పున అందుతాయన్నారు. కార్మికులకు ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కమిటీ ముందు ఉంచాలని, సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ధ్యానబోయిన శ్యామ్, జిల్లా కార్యదర్శి అబ్దుల్ రజాక్, మండల అధ్యక్షులు దాసరి గోపి, స్థానిక కార్మికులు పాల్గొన్నారు.




# మా సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### - తహసిల్దార్ కు టిజిఈ జేఏసీ నేతల వినతి పత్రం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా కలం : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్న భోజన సమయంలో ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ కు తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంయుక్త చర్య కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీజీఈ జేఏసీ నాయకులు మాట్లాడుతూ... రెండవ వేతన సవరణ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ పథకం పునరుద్ధరణతో పాటు 63 డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ ప్రేమ్ కుమార్ పై అధికారులకు సదరు విషయాన్ని నివేదించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ ఎల్లారెడ్డి తాలూకా అధ్యక్షులు మహిపాల్, యూనిట్ కార్యదర్శి శరన్ కుమార్, కోశాధికారి రవీందర్, ఉపాధ్యక్షుడు రాజా గౌడ్, శ్రీకాంత్, మహిళా ఉపాధ్యక్షురాలు వసంతలక్ష్మి, పిఆర్టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, నాయిని వినయ్ కుమార్, పి ఆర్ టి యు రాష్ట్ర సహాధ్యక్షులు మైదపు కృష్ణమూర్తి, రమేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసీరామ్, నాగరాజు, రాష్ట్ర కార్యదర్శులు జోషి శ్రీధర్, జిల్లా కార్యదర్శి నరేష్, మండల, జిల్లా కార్యవర్గ సభ్యులు వేణు, షాకీర్, లక్ష్మణ్, అనిల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ విద్యార్థిని మృతి ప్రభుత్వ హత్యే

### - విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి

### - బీసీ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి, కార్యదర్శి నారాగౌడ్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజాకలం : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి, రాష్ట్ర కార్యదర్శి నారాగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక బీసీ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం సందర్శించారు. గత రెండురోజుల క్రితం నస్రుల్లాబాద్ మండలం హాజీపూర్ తండాకు చెందిన 8వ తరగతి విద్యార్థిని శ్రావణి (13) స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో అనుమానాస్పద మృతి ఘటనపై బీసీ సంఘం నాయకులు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలిక మృతి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఒక నిండు ప్రాణం పోయినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. బీసీ పిల్లల ప్రాణాలకు విలువ లేదా..? అంటూ మండిపడ్డారు. ఈ ఘటన వెనుక అసలు నిజాలను తక్షణమే బయటపెట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ వసతి గృహాల నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఒక్కో హాస్టల్‌కు ఒకే వార్డెన్ ఉండాల్సి ఉండగా, ఒకే వార్డెన్‌ను రెండు మూడు హాస్టళ్లకు ఇన్‌చార్జ్‌గా నియమించడం వల్లే ఇలాంటి విషాద సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ఘటనకు బాధ్యులైన ఇన్‌చార్జ్ వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మృతురాలి కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి నిజాలు ప్రజల ముందుంచాలని, నిర్లక్ష్యానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మంగలి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు నాగం దేవేందర్, ముక్తల్ మండల అధ్యక్షులు మయూర్, లింగంపేట్ మండల అధ్యక్షులు లక్ష్మణ్, ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షులు దేవల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

### :డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీందర్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 17:

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రైతు వేదికలో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్మూర్ జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవీందర్ హాజరై కార్యక్రమాలను సమీక్షించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎటువంటి వ్యాధులు కూడా వ్యాపించకుండా నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు, అలాగే గర్భిణీ స్త్రీల నమోదు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంపు,వేసవికాలంలో వడదెబ్బ నివారణ చర్యలపై ప్రత్యేకంగా చర్చించారు. గ్రామాల్లో గృహ సందర్శనల సమయంలో సిబ్బంది తప్పనిసరిగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు.అలాగే ప్రజల్లో వడదెబ్బ ప్రమాదాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్పందన,ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, పర్యవేక్షకులు స్వరూప,వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# బార్బర్ షాపులకు ఉచిత విద్యుత్ అందించాలి

### -ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌కు నాయీబ్రాహ్మణ జేఏసీ విన్నపం



గుంటూరు,ఏప్రిల్ 17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

బార్బర్ షాపులు నిర్వహిస్తున్న ప్రతి నాయీబ్రాహ్మణుడికి ఆదాయ ధ్రువీకరణ పత్రంతో సంబంధం లేకుండా ఉచిత విద్యుత్ వర్తింపజేయాలని నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు డిమాండ్ చేశారు.గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో జేఏసీ ప్రతినిధి వర్గం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బార్బర్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును మంజూరు చేస్తూ జీవో నెంబర్ 69 విడుదల చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో విద్యుత్ అధికారులు 75 వేల రూపాయల లోపు ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉంటేనే పథకం అమలు చేస్తామని కొర్రీలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో మూడు నెలల పాటు పథకాన్ని అమలు చేసి,తిరిగి మళ్ళీ బిల్లులు కట్టాలని డిమాండ్ చేసి కట్టించుకోవడం వృత్తిదారులను ఇబ్బందులకు గురిచేస్తోందని పేర్కొన్నారు.కేవలం కుల ధ్రువీకరణ,లేబర్ లైసెన్స్,ఆధార్ కార్డు మరియు షాపు ముందు వృత్తిదారుడు ఉన్న ఫోటో ఆధారంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మినహాయింపు ఇచ్చి,మిగిలిన యూనిట్లకు మాత్రమే బిల్లులు జారీ చేయాలని వారు కోరారు.నాయీబ్రాహ్మణుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ తక్షణమే స్పందించారు.ఆయన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో ఫోన్లో మాట్లాడి,క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను వివరించారు.అర్హులైన నాయీబ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్ అందేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ గుంటూరు అర్బన్ కమిటీ అధ్యక్షులు గంగాధర భాస్కర్,సహాయ కార్యదర్శి నాగులవంచ రవీంద్ర,ఆర్గనైజర్ అద్దంకి రవి,వణుకూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి అనే వ్యక్తి శుక్రవారం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హాజీపూర్ కు చెందిన రాజిరెడ్డి కేబుల్ టీవీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఎండాకాలం ప్రారంభమైన నేపథ్యంలో తన ఇంట్లో పాడైపోయిన పాత ఎయిర్ కూలర్‌కు మరమ్మతులు చేసే క్రమంలో శుక్రవారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు లైవ్ వైర్ అతని చేతికి తగిలింది. దీంతో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే కింద పడిపోయాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే రాజిరెడ్డిని చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ రాజులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శు



క్రవారం మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాధికారి రాజులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థినిలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు లింగమూర్తి తదితరులు ఉన్నారు.

## బషీరాబాద్‌లో అడవి జంతువులకు తాగునీటి సౌకర్యం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 17:

నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన బషీరాబాద్ గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో అడవి జంతువులకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటూ గ్రామ పాలకవర్గం,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.




ఎండాకాలంలో నీటి కొరతతో అడవి జంతువులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో,అటవీ ప్రాంతాల్లో నీటి తొట్టెలను ఏర్పాటు చేసి వాటిలో నిత్యం నీరు నింపే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరుణ్ మాట్లాడుతూ, అడవి జంతువులు సంరక్షణలో భాగంగా తాగునీటి సౌకర్యం కల్పించడం చాలా అవసరమని తెలిపారు.గ్రామ ప్రజలు కూడా అటవీ ప్రాంతాల్లోని నీటి వనరులను కాపాడాలని, వన్యప్రాణులకు హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామ పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ, ప్రకృతి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, జంతువులకు నీటి సౌకర్యం కల్పించడం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడవచ్చని అన్నారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు అభినందించారు.

## పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు నుండి తప్పిస్తామని డబ్బులు డిమాండ్ చేసిన రిపోర్టర్ మీద కేసు నమోదు

భీంగల్, (ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 17 :

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పరిధిలో శుక్రవారం పురాణిపేట కు చెందిన ఫిర్యాది అతని కొడుకు మీద భీంగల్ పి.ఎస్ లో కేసు నమోదు కాగా, అట్టి కేసు నుండి తప్పిస్తామని అందుకు ఫిర్యాదు వద్ద నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేయగా, అతను డబ్బు ఇవ్వకపోయేసరికి అతని షాప్ లోకి వెళ్ళి, బూతు మాటలు తిడుతూ వారి గురించి పేపర్ లో రాస్తామని బెదిరించిన వ్యక్తి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది. ఇట్టి విషయంలో పోలీస్ స్టేషన్ లో పని చేసి పెడతామని, పోలీస్ పేరిట ఎవరైనా వ్యక్తులు, దళారులు,మధ్యవర్తులు, విలేకరులు డబ్బులు అడిగినచో నేరుగా పోలీసులకు సమాచారం అందించగలరు. అదే విధంగా ఎవరు కూడా పోలీస్ సేవలకోసం డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని భీంగల్ సిఐ.పొన్నం సత్యనారాయణ గౌడ్ తెలిపారు.



# మీడియా రంగంలో మహిళల ప్రాధాన్యత పెరగాలి



**-చిన్న మధ్య తరహా పత్రికలను ప్రోత్సహించాలి**

**-పాత్రికేయ వృత్తిలో విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలి**


**-టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య**

హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా కలం ప్రతినిధి)

మీడియా రంగంలో మహిళలకు మంచి అవకాశాలున్నాయని, అవకాశాలను సద్వినియోగం చేసుకొని పాత్రికేయ వృత్తిలో రాణించాలని సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. శుక్రవారం హైదరాబాద్ వనస్థలిపురంలోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో మహిళా జర్నలిస్టు యాదమ్మ నేతృత్వంలో వెలువడుతున్న "జన సమయం" పక్ష పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఒకప్పుడు ప్రింట్ పత్రికలకే పరిమితమైన మీడియా రంగం ఇప్పుడు ఎలక్ట్రానిక్ రంగంతో విస్తరించి సమాచారం వేగవంతమైందని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో వచ్చిన టీవీ, సోషల్ మీడియా, యూట్యూబ్, డిజిటల్ మీడియా వల్ల పత్రిక రంగం ప్రజాదరణ కోల్పోకుండా పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న, మధ్య తరహా పత్రికలను ప్రోత్సహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా ప్రభుత్వం చిన్న,మధ్య తరహా పత్రికల పట్ల కక్షసాధింపు ధోరణి అవలంభిస్తుందని,ఈ వైఖరి సరైంది కాదని అన్నారు. పాత్రికేయ వృత్తిలో విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని,పవిత్రమైన జర్నలిజం వృత్తిని అపవిత్రం చేయడం సమాజానికి మంచిది కాదని అన్నారు.

పత్రికా రంగంలో ఒక మహిళా జర్నలిస్టు ధైర్యంతో పక్ష పత్రికను నడిపేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు. ఏ పత్రికైనా ప్రజలకు ఉపయోగపడే మంచి వార్తలు, వార్తా కథనాలతో ప్రజాదరణ పొందే టట్లు కృషి చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్ గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో
# సీసీ కెమెరాలు ఏర్పాటు

వలిగొండ ఏప్రిల్ 17 ప్రజాకలం:ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ఉచితంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయమని,స్థానిక ఎస్ఐ యుగంధర్ గౌడ్ ఇందుర్ విద్యా సంస్థల ఛైర్మెన్ రేపాక ప్రదీప్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదే గ్రామానికి చెందిన జువ్వగాని శ్రీహరి గౌడ్ సుమారు 70 వేల రూపాయల విలువగల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.సీసీ కెమెరాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



ఎస్ఐ యుగేందర్ గౌడ్,ఇందుర్ విద్యా సంస్థల ఛైర్మెన్ రేపాక ప్రదీప్ రెడ్డిలు హాజరై సీసీ కెమెరాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాలంతో పాటు మనం మారాల్సిన అవసరం ఉందన్నారు.ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని,జువ్వగాని శ్రీహరి పాఠశాలలో సి సి కెమేరాలు ఏర్పాటు చేయడం హర్షిందగిన విషయమాన్నారు.పాఠశాల విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని స్కూల్స్ లో సి సి కెమేరాలు ఏర్పాటు చేసిన శ్రీహరిని అభినందించారు.గ్రామంలో సి సి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని,ఇది ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు.నేరస్తులను పట్టుకోవడానికి సిసి కెమేరాలు కీలకం అవుతున్నాయని,గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దేశ బోయిన బాలస్వామి,ఉప సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమృతం రెడ్డి,రేపాక దిలీప్ రెడ్డి,ఉపాధ్యాయులు బిక్షపతి,జువ్వగాని సుమన్,రాకేష్,మహ్మద్ జానీ,జోర్క సంజీవ,మార్క సత్యనారాయణ,నల్లమాస దయాకర్,చక్రపాణి,చాంద్ పాష,పాల్వంచ గణేష్,జువ్వగాని లింగస్వామి, మహేష్,లింగస్వామి,అయ్యప్ప,వెంకటేష్,నర్సింహ, స్వామి,తదితరులు పాల్గొన్నారు

# మాదిగలకు11% రిజర్వేషన్లు కల్పించాలి -ఎమ్మార్పీఎస్ డిమాండ్

మేడ్చల్ ఎప్రిల్ 17(ప్రజాకలం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న 15% ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ ప్రకారం మాదిగల జనాభా ప్రాతిపదికన కనీసం 11% రిజర్వేషన్లు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి డిమాండ్ చేసింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ అధ్యక్షతన పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు కేశపాగ రాంచందర్ మాదిగలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గతంనుంచే మాదిగల జనాభా 10--11% మధ్యలో ఉంటుందని పేర్కొంటూ వచ్చారు. ఇటీవల నిర్వహించిన కులగణన నివేదికతో ఆ విషయం మరింత స్పష్టమైందని పేర్కొన్నారు. ఈ గణన ఇంకా పూర్తిస్థాయిలో శాస్త్రీయంగా జరగలేదని, పూర్తిస్థాయి



పారదర్శక సర్వే నిర్వహిస్తే మాదిగల జనాభా ఇంకా పెరిగే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం కేటాయించిన 9% రిజర్వేషన్లను కొంతమంది మేధావులు స్వాగతించడం దురదృష్టకరం. ఇది మాదిగ జాతి హక్కులను దెబ్బతీసే చర్యగా ఎమ్మార్పీఎస్ అభిప్రాయ పడింది. జాతి ప్రయోజనాలను పక్కనబెట్టి పాలకుల మెప్పుకోసం పనిచేసిన వారిని మాదిగ సమాజం ఎప్పటికీ అంగీకరించదని స్పష్టం చేసింది. ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు దశలోనే మందకృష్ణ మాదిగ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మాదిగలకు 11% రిజర్వేషన్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసిన విషయం గుర్తు చేశారు. మాదిగలకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైనే ఉందని తెలిపారు. మాదిగ సమాజంలో ఉన్న పేదరికం, నిరుద్యోగం, విద్యా వెనుకబాటుతనం వంటి సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలని, విద్య,ఉపాధి అవకాశాలను విస్తరించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగజాతి మరింత సంఘటితం కావాలని, సామాజిక న్యాయం సాధన కోసం బలమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చింది. మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల అత్యున్నత కమిటీలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి స్థానం కల్పించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి యావత్తు మాదిగజాతి తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఇది మాదిగ జాతికి లభించిన గౌరవప్రదమైన గుర్తింపుగా పేర్కొన్నారు. మాదిగలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోరపాక అంజి మాదిగ, విహెచ్ పిఎస్ నాయకులు వినయ్,ఎంజేఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్,ఎల్ల సంతోష్ ,రమేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కవిత నోట సర్వోదయ తెలంగాణ,
# సామాజిక తెలంగాణే లక్ష్యం

**- ప్రతి కులానికి రాజ్యాధికారం దక్కాలి : కల్వకుంట్ల కవిత**

**- జాగృతి పార్టీకి మారోజు వీరన్న అనుచరుల మద్దతు - ప్రభుత్వ ఉద్యోగులను కాంగ్రెస్ వంచించింది**



హైదరాబాద్, ఏప్రిల్ 17 :ప్రజా కలం ప్రతినిధి:

తెలంగాణలో అన్ని వర్గాలకు, కులాలకు రాజ్యాధికారం దక్కాలన్నదే తన ధ్యేయమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ సిద్ధించి 12 ఏళ్లు గడిచినప్పటికీ, ఇప్పటికీ కనీసం గ్రామ వార్డు పదవికి కూడా నోచుకోని కులాలు ఎన్నో ఉండటం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 25న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే నూతన రాజకీయ పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ సంపూర్ణ మద్దతు ప్రకటించాయని ఆమె తెలిపారు. హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ తదితరులు కవితను కలిసి మద్దతు లేఖ అందజేశారు.

**భౌగోళికం వచ్చింది.. సామాజికం రావాలి**

భౌగోళిక తెలంగాణ సాకారమైనా, సామాజిక తెలంగాణ లక్ష్యం ఇంకా నెరవేరలేదని కవిత గుర్తు చేశారు. ఉద్యమ సమయంలోనే ప్రొఫెసర్ జయశంకర్ సార్‌తో ఈ విషయం చర్చించినట్లు తెలిపారు. భారత కుల వ్యవస్థలో సామాజిక న్యాయం నిరంతర పోరాటమని ఆయన చెప్పేవారని, అందరికీ అధికారం దక్కాలని నేను కోరుకున్నప్పటి నుంచే నాకు కష్టాలు మొదలయ్యాయని వెళ్ళడించారు.. కానీ ప్రతి కష్టాన్ని పాఠంగా మలుచుకుని కసిగా లక్ష్యం వైపు సాగుతున్నాని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం, కులాల అస్తిత్వం కోసం పోరాడిన మారోజు వీరన్న ఆశయాలను తాము ముందుకు తీసుకెళ్తామని, ఆయన అనుచరుల మద్దతు తమకు కొండంత ధైర్యాన్నిచ్చిందని ఆమె వివరించారు.

**మాజీ మావోయిస్టుల పక్షాన పోరాటం**

తెలంగాణ ఉద్యమంలో సుమారు లక్ష మంది మాజీ మావోయిస్టులు పాల్గొని బీఆర్ఎస్‌ను బలోపేతం చేశారని, అయితే స్వరాష్ట్రంలో వారికి ఒరిగిందేమీ లేదని కవిత విమర్శించారు. ఉద్యమకారులు, అమరవీరుల తరహాలోనే మాజీ మావోయిస్టుల సంక్షేమం కోసం కూడా తాము భూపోరాటం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఇకపై మనల్ని అడ్డుకునే శక్తి ఏదీ లేదని,అందరం కలిసి సమన్వయం తో సర్వోదయ తెలంగాణ కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు.

**ఉద్యోగుల సమస్యలపై నిరసన**

ప్రభుత్వ ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా వంచిస్తోందని కవిత మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని ధ్వజమెత్తారు. సీపీఎస్ రద్దు,పాత పెన్షన్ స్కీం పునరుద్ధరణ వంటి హామీలను గాలికి వది లేశారని ఆరోపించారు. ఉద్యోగుల హెల్త్ స్కీం కాగితాలకే పరిమితమైందని,ఐదు డీఏలు పెండింగ్‌లో పెట్టి రిటైర్మెంట్ బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక సంఘాలు చేపట్టిన ఆందోళన కు తెలంగాణ జాగృతి తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు కవిత వెల్లడించారు.



# తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై తెలంగాణ సమాజం ఆగ్రహం

**- మంత్రి పొన్నం లేఖపై కేంద్రం స్పందించాలి**

**- రాష్ట్ర బీజేపీ తేజస్వీ మాటలను సమర్థించటం సిగ్గుచేటు**

**- బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలి**

**- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**



మహేశ్వరం, ఏప్రిల్ 17,(ప్రజా కలం)

తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలకు బేషరత్తుగా ఆపార్టీ క్షమాపణలు చెప్పాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి డిమాండ్ చేశారు. సుధీర్ఘ పోరాటానికి నాటి సోనియమ్మ మద్దతు తెలిపితేనే విభజన సాధ్యమైందన్నారు. అవగాహన లేని మాటలపై రాష్ట్ర బీజేపీ నాయకత్వం స్పందించాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారి లేఖకు కేంద్రం, స్పీకర్ స్పందించాలని కిచ్చెన్న కోరారు. ఆరు దశాబ్దాల పోరాటాన్ని తక్కువ చేసి మాట్లాడటంపై తెలంగాణ యావత్ సమాజం ఆగ్రహిస్తోందని కేఎల్ఆర్ అన్నారు. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను సమర్థించటం సిగ్గు చేటని కాషాయ పార్టీకి లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు సూచించారు. మహిళా బిల్లుతోపాటు మరో రెండు బిల్లుల వెనుక బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. అన్యాయమైన బిల్లులను కాంగ్రెస్ అగ్రనాయకత్వం అడ్డుకుంటుందన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com